# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

బుధవారం 15.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం

## పనులు ప్రారంభించండి



9

## కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

# సింగరేణిని దోచుకున్నాయి

02

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి

**కిషన్ రెడ్డి**



- సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- సింగరేణి భవిష్యత్ బలోపేతానికి కేంద్రం కట్టుబడి ఉంది

సింగరేణి అభివృద్ధిని కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిర్ల క్ష్యం చేశాయని బిజెపి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపిం చారు. మంగళవారం గోదావరిఖనిలోని ఫైవ్ ఇంక్లైన్ గని ఆవరణలో నిర్వహించిన భరోసా యాత్ర సభలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు సుమారు 1.2 లక్షల మంది సింగరేణి కార్మికులు ప్రస్తుతం దాదాపు 35 వేల కార్మికులు ఉన్నారన్నారు.సింగరేణి అభివృద్ధి కంటే రాజకీయాలకే ప్రా ధాన్యం ఇచ్చారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిం చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సమస్యల పరిష్కా రంపై దృష్టి పెట్టకుండా అంతర్గత విభేదాలతో కాలం గడుపు తోం దని విమర్శించారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి కంపెనీని కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు సర్వ నాశనం చేశా రని సంస్థకు రావాల్సిన నిధులు సకాలంలో అందక కార్మికులకు జీతాలు చెల్లింపులు చేయడానికి బ్యాంకుల వద్ద అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు .

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కన్నుమూత

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైకాపా సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం కన్నుమూశారు. కొన్ని నెలలుగా ఆనారోగ్యంతో బాధ పడుతున్న ముద్రగడ మంగళ వారం సాయంత్రం ప్రాణాలు విడిచారు. హైదరాబాద్ సింధు ఆస్పత్రిలో శ్వాసకోస సమస్యకు చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించడంతో ముద్రగడ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో ఏపీలో విషాదం నెలకొంది.కాపు ఉద్యమంతో ప్రసిద్ధి చెందిన ముద్రగడ పద్మనాభం ఇకలేరు. గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన 73 ఏళ్ల వయ సులో అందర్నీ విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో జన్మించిన ము ద్రగడ.. తండ్రి వీర రాఘవరావు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు. వీర రాఘవరావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొం దగా.. 1978లో జనతా పార్టీ ఎమ్మెల్యేగా ముద్రగడ తన రాజకీయ జీవితాన్ని ప్రారం భించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మంత్రిగా సేవలం దించారు.సుదీర్ఘ రాజకీయ ప్రయా ణంలో కొన్నాళ్లు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలోనూ పనిచేసిన ముద్రగడ 2024 ఏపీ ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాం గ్రెస్‌లో చేరారు. పిఠా పురం నుంచి పోటీ చేసిన ముద్రగడ.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఓడిస్తానని లేదంటే తన పేరు చివర రెడ్డిని చేర్చుకుంటానని శపథం చేశారు. కానీ, పవన్ విజయంతో మాటకు కట్టుబడి తన పేరును ముద్రగడ పద్మనాభం రెడ్డిగా మార్చుకున్నారు ఆయన.



తొలి వన్డేలో

## భారత్ విజయం

అక్షర్ ఆల్‌రౌండ్ షో..గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్



**బర్మింగ్‌హమ్ :** వరుసగా రెండు టీ20 సిరీస్ ఓటముల నైరాశ్యంలో ఉన్న భారత క్రికెట్ జట్టును వన్డే ఫార్మాట్ మళ్లీ విజయాల బాట పట్టించింది. ఇంగ్లండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా మంగళవారం బర్మింగ్‌హమ్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియా.. 6 వికెట్ల తేడాతో నెగ్గి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. ప్రత్యర్థి నిర్దేశించిన 259 పరుగుల ఛేదనను భారత్.. 45.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదిం చింది. శుభ్‌మన్ గిల్ (75 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్‌తో 80 రిటైర్డ్ హర్ట్) కెప్టెన్ ఇన్నింగ్స్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అక్షర్ పటేల్ (52 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 57 నాటౌట్) ఆల్‌రౌండ్ మెరు పులకు తోడు వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) రాణించాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 47.5 ఓవర్లలో 258 రన్స్‌కు ఆలౌ ట్ అయింది. 80కే 5 కీలక వికెట్లు కోల్పోయిన దశలో ఆ జట్టును జో రూట్ (76 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 76 నాటౌట్), లియామ్ డాసన్ (83 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 68) ఆదుకున్నారు. బ్యాట్‌తో మెరిసిన అక్షర్.. బంతితో (4/62) నాలుగు వికెట్లు తీయగా ప్రసిద్ధ్ (2/50), యువ పేసర్ గుర్నూర్ బ్రార్ (2/61)కు తలా రెండు వికెట్లు దక్కాయి. ఈనెల 16న కార్డిఫ్‌లో రెండో వన్డే జరుగుతుంది.

## సాగుపై ఎల్‌నినో ప్రభావం

**నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలి**

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**

**హైదరాబాద్, జులై 14:** ఎల్‌నినో ప్రభా వంపై తెలంగాణలోని రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచనలు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ఆయన నేరుగా మాట్లాడారు. తెలంగాణలో 30 నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించిందని తెలిపారు. వచ్చే మూడు నెలలూ వర్షాభావ పరిస్థి తులే ఉండవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఈ సంద ర్భంగా రైతులకు ఆయన సూచించారు. వరి, చెరకు వంటి అధిక నీటి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పం టలు సాగు చేయాలని వారికి వివరిం చారు. జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు మంత్రి తుమ్మల వివరించారు. తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే వంగడాలు ఎంచుకోవా లని రైతులకు స్పష్టం చేశారు. వ్యవసా య, నీటి పారుదల, భూగర్భ జలాలు - భారత వాతావరణ విభాగం సమన్వ యంతో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తామని చెప్పారు.జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఈ సంద ర్భంగా అధికారులను మంత్రి ఆదేశిం చారు. చిరు ధాన్యాల సాగు పెంచాలని హైదరాబాద్‌లోని ది ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సూచించిం దని గుర్తు చేశారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులతో వర్షాభావాన్ని ఎదుర్కోవాలని నిపుణులు సూచనలు చేశారని పేర్కొన్నా రు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిం చాలని రైతులకు మంత్రి తుమ్మల నాగే శ్వరరావు విజ్ఞప్తి చేశారు.



## ఇథనాల్‌పై నెపం పెట్టొద్దు

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**



**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇథనాల్ బ్లెండెడ్ ఇంధన (ఈ20) విధానాన్ని రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సమర్థించుకున్నారు.వాహనంలో లోపం తలెత్తిన ప్రతిసారీ ఈ20 ఇంధనం కారణమని భావించడం తగదని చెప్పారు. ఈ20 పెట్రోల్ విష యంలో ప్రముఖ యూట్యూబర్, వ్లాగర్ సౌరవ్ జోషీ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకున్న నేపథ్యంలో మంత్రి గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ20 పెట్రోల్‌తో తన బెన్జ్ కారు మైలేజీ తగ్గిందని సౌరవ్ జోషీ అంత కుముందు కామెంట్ చేసిన విషయం తెలిసిందే. ఇది నెట్టింట తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో మెర్సిడీజ్ బెన్జ్ ఇండియా సంస్థ వివరణ ఇచ్చింది. భారత్‌లో తా ము బీఎస్ 6 ప్రమాణాల ప్రకారం రూపొందించిన వాహనాలను విక్రయిస్తున్నామని తెలి పింది. ఇవి ఈ20 పెట్రోల్‌కు అనుకూలమైనవని తెలిపింది. దీంతో, జోషీ తన కామెం ట్స్‌ను వెనక్కు తీసుకున్నాడు.ఈ ఉదంతంపై మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం స్పందిస్తూ పర్యావరణహిత ప్రత్యామ్నాయ ఇంధనాల విషయంలో భారత్ మొదటి నుంచీ పారదర్శక విధానాన్ని అనుసరిస్తోందని అన్నారు. 'ప్రజలకు వాస్తవాలు అన్నీ తెలుసు. పర్యావరణహిత ఇంధనాల వినియోగం పెంచే విషయంలో ప్రణాళిక వివరాలను ప్రతి దశలో ప్రజలతో పంచుకుంటూనే ఉన్నాము' అని అన్నారు. ఇంధన రంగంలో స్వావలంబన సాధించడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## మీనాక్షి వద్దకు కొండా,కడియం పంచాయితీ

**కడియం శ్రీహరిపై**

**మీనాక్షి నటరాజన్‌కు మంత్రి సురేఖ ఫిర్యాదు**

**హైదరాబాద్:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొం డా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య వివాదం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వద్దకు చేరింది. ఈ విషయంపై మీనాక్షి నటరాజన్‌తో మంగళవారం మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడి యం శ్రీహరిపై ఆమె ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కడి యం తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నా రని, అనవసర వివాదాల్లోకి లాగుతున్నారని మీనాక్షి నటరాజన్ దృష్టికి సురేఖ తీసుకెళ్లారు.అలాగే ఇద్దరి మధ్య నెలకొన్న వివాదానికి సంబంధించిన అన్ని అం శాలను నటరాజన్‌కు వివరించారు. మంత్రి సురేఖ వివరించిన అన్ని అంశాలను ఓపికగా విన్న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సంయమనం పాటిం చాలని మంత్రికి సూచించారు. అయితే, తన పని తాను చేసుకుంటుంటే అనవసరంగా బయటకు రప్పిస్తు న్నారని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నచిన్న విషయాలను పెద్దగా పట్టించు కోవద్దని సురేఖకి మీనాక్షి నటరాజన్ సూచించారు. కాగా, ఈ వివాదంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఎమ్మెల్యే కడియంపై మంత్రి సురేఖ ఫిర్యాదు చేశారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



## తెలంగాణ సాంస్కృతిక సారధి కవి,గాయకులు పిన్నింటి రత్నం

వాస్తవం : మద్దూరు

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని,మన ఓటు-మన బాధ్యత' అని తెలంగాణ సాంస్కృతిక సారధి కవి, గాయకులు పిన్నింటి రత్నం అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఓటరు సవరణ జాబితా కార్యక్రమంలో భాగంగా..అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో మంగళవారం బిఎల్ఓ ఘనబోయిన మంజులతో కలిసి ఆయన ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను నింపారు.?ఈ సందర్భంగా పిన్నింటి రత్నం మాట్లాడుతూ... అర్హత కలిగిన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు తమ సరైన వివరాలను బిఎల్ఓ అధికారికి అందించి,కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు లోపల ఓటుఎనమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,ఓటర్లు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బ్యాంకులని, ఆన్లైన్ గేమ్‌లని నమ్మకండి మీ కుటుంబాలను తాకట్టు పెట్టకండి

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

అన్ని జిల్లాల్లో గందరగోళం జరుగుతున్న ప్రజలు మోసపోతున్న ఏమి చేయలేకపోతున్నాం.ఆధార్ కార్డు పాన్ కార్డు నుండి లక్షలకు లక్షలు ఇస్తామని మోసం చేస్తూ ఆన్ లైన్ గేమ్ లు ఆన్ లైన్ బ్యాంకులు. ఇవన్నీ నమ్మకండి. ఏదో విధంగా మిమ్మల్నినమ్మించి మోసాలకు పాల్పడుతున్నారు ఒక ఐదు రూపాయల నోటు నీకు చూపించి.20 లక్షలు వస్తాయి అనినోటు ఉంటే మాకు వాట్సప్ చేయండి అంటూ నీ దగ్గర డబ్బులు గుంజే ప్రయత్నం విచ్చలవిడిగా సాగిస్తున్నారు. ఆ తర్వాత నీ నెంబర్ని బ్లాక్ లిస్టులో పడేస్తారు ఇలాంటి యాప్‌లను ఇలాంటి మనుషులను ఫేస్ వాట్సప్ యూట్యూబ్‌లో చాలా విస్తరించిపోయాయి. దీనికి మన జాగ్రత్త మనము ఉండాలి దేనికి లొంగ వద్దు దీనికోసం చట్టపరంగా కూడా ఏం చేయ లేకపోతున్నాం. ఆ నంబరు పనిచేయదు. పోలీసు వారు కూడా వాట్సాప్ స్టేట్ మెంట్లు పెడుతున్నారు జాగ్రత్తగా ఉండండి అని అయినా కూడామీరు మీరు మోసపోతున్నారు మోసపోకండి ఇలాంటివి నమ్మకండి మీకు తెలియజేస్తున్నాము. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న కూడా వాళ్ళు చెప్పే మాటలు విని కూడా ప్రజలు మోసపోతున్నారు వాళ్ళందరికీ చెప్పేది ఒకటే ఇవన్నీ నమ్మకండని రమేష్ మాసాని ఐ ఎఫ్ టి యు చెన్నూరు డివిజన్ నాయకుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, . పిడిఎస్.యు చెన్నూర్ మండల నాయకుడు, జింకపోషం ఐఎఫ్ టి.యు కోటపల్లి మండల్ నాయకులు, కడాల మల్లయ్య, అఖిలభారత రైతు కూలీ సంఘం కోటపల్లి మండల్ నాయకులు, సుంకరి కిష్ట య్య, కోటపల్లి మండలం నాయకుడు తదితరులు పాల్గొన్నా రు.



# సింగరేణిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు దోచుకున్నాయి

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి భరోసా యాత్రలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి విమర్శలు

వాస్తవం :గోదావరిఖని

సింగరేణి అభివృద్ధిని కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని బిజెపి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గోదావరిఖనిలోని ఫైవ్ ఇంక్లైన్ గని ఆవరణలో నిర్వహించిన భరోసా యాత్ర సభలో ఆయన మాట్లాడారు.ఒకప్పుడు సుమారు 1.2 లక్షల మంది సింగరేణి కార్మికులు ప్రస్తుతం దాదాపు 35 వేల కార్మికులు ఉన్నారన్నారు.సింగరేణి అభివృద్ధి కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా అంతర్గత విభేదాలతో కాలం గడుపుతోందని విమర్శించారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి కంపెనీని కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు సర్వనాశనం చేశారని సంస్థకు రావాల్సిన నిధులు సకాలంలో అందక కార్మికులకు జీతాలు చెల్లింపులు చేయడానికి బ్యాంకుల వద్ద అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి భవిష్యత్ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్-2 నామినేషన్ పద్ధతిలో సింగరేణికి కేటాయించారన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సింగరేణి సమస్యను తీసుకు వెళ్లడంతో ఈ బొగ్గు బ్లాక్లు సింగరేణికి కేటాయించబడ్డాయన్నారు.సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు వారి పిల్లలకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కేటాయించారని ఆరోపిస్తూ, 118 కోల్ బ్లాగులు కేటాయింపుల అంశంపై కాగ్, సుప్రీంకోర్టు సిబిఐ విచారణలు జరిగాయని తెలిపారు ఈ విచారణలో కాంగ్రెస్ మంత్రులు జైలు పాలయాలని వివరించారు.భరోసా యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ఈటెల రాజేందర్ మహేశ్వర్ రెడ్డి రాకేష్ రెడ్డి వెంకట్ రమణారెడ్డి అంజిరెడ్డి పాయల శంకర్ భూమాస శ్రీనివాస్ నాయకులు ప్రజాప్రతినిధులు సింగరేణి కార్మికులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ప్రమాదాల నివారణకు భారీకేడ్‌లు బిగింపు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

అధికారుల బృందం మంగళవారం ఎల్లారెడ్డిపేట పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్స్ ఏర్పాటు చేశారు.ఈ పరిశీలనలో జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ , ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,ఆర్టిఏ కమిటీ సభ్యుడు శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## కార్పొరేటర్ నేలకంటి రాము ఆధ్వర్యంలో

వాస్తవం: గోదావరిఖని

ప్రజారోగ్య సంరక్షణే లక్ష్యంగా సోమవారం 38వ డివిజన్ లోని సీనియర్ సిటిజన్ హాల్లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్ సీతానగర్ వినోబా నగర్ లెనిన్ నగర్ హనుమాన్ నగర్ లోని ప్రజలకు మెడికల్ క్యాంపు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నిరంతరం ఉచితంగా అందించేందుకు నిపుణులైన వైద్యులతో 157 రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ ఆరోగ్య శిబిరంలో పూర్తిగా ఉచితంగా బీపీ షుగర్ ఈసీజీ మెడిసిన్ డెంటల్ కంటి పరీక్షలు వంటి అనేక అనారోగ్యాలపై నిపుణులైన వైద్యుల బృందం ప్రత్యేక శ్రద్ధతో చికిత్సలు అందించారు.మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం జనరల్ ఫిజీషియన్ జనరల్ సర్జన్ డి ఎం ఓ ( డ్యూటీ మెడికల్ ఆఫీసర్) మరియు టెక్నికల్ నాన్ టెక్నికల్ స్టాఫ్ పాల్గొని పరీక్షలు కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటరాజు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ కవంపల్లి కనకలక్ష్మి, కమల్ శనగరపు మల్లేష్ బొంత వెంకటేష్ శ్రావణ్ వడ్లనారాయణ కారం శ్యామ్ రామ్ కి నూకల అభిషేక్ రేడియం శ్రీను దుర్గా పాల్గొన్నారు.



వాస్తవం



# మా ఊరు చేరాలంటే... బురదంటాల్సిందే





**పాలవాగుపై బ్రిడ్జి లేదు**
**కేకే -5 మైన్ వరకు బీటీ రోడ్డు లేదు**
**నాటి టీఆర్ఎస్ ,బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుండి నేటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హామీలకే పరిమితమయ్యారంటున్న ప్రజలు**

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని శంకర్పల్లి గ్రామానికి గత 8 సంవత్సరాలుగా పూర్తిగా అందుబాటులోకి రాని గ్రామ సర్పంచి భవనం ఉంది. వార్డు మెంబర్లు ఉన్నారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన చక్రం తిప్పు గలిగిన నాయకులున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ఎవరి స్వార్థం కోసం వాళ్లు పైరవీలు చేస్తున్నారే తప్ప.గ్రామ ప్రజల రవాణా సౌకర్యం కొరకు, పుట్టిన గ్రామానికి సరైన దారి లేక బురదల యమైన దారులపై గ్రామ ప్రజలు ప్రయాణం చేయలేక పలు అవస్థలు పడుతున్నారు అనేది మరిచిపోతున్నారు. కోట్ల రూపాయలున్న గ్రామానికి సరైన దారి లేకపోతే.. ఆ ఊరికి, ఆ గ్రామ ప్రజలకు సరైన ఆదరణ లభించదు. వ్యక్తిగతంగా పది ఎకరాల భూమి ఉండడం కాదు. గ్రామానికి సరైన దారి ఉండాలి. ఎలక్షన్లో గెలవడం కాదు, గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో నిలబెట్టాలి అంటున్నారు ఇక్కడి ప్రజలు. ఎలక్షన్ల సమయంలో ఎమ్మెల్యే, ఎంపీకి నిలబడ్డ వ్యక్తులు మమ్మల్ని గెలిపిస్తే శంకరపల్లి గ్రామానికి పాలవాగుపై బ్రిడ్జి కట్టిస్తాము, కేకే-5 మైన్ నుండి, మీ గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీలను గ్రామ వార్డు మెంబర్లు, సర్పంచ్ ,ఆ గెలిపిసిన ఎమ్మెల్యేలకు గుర్తు చేయాలి కదా ..పని అయ్యేంతవరకు ఆ నాయకుల వెంబడి పడాలి. పదిసార్లు తిరగాలి.ప్రజల ప్రధాన సమస్యలు నెరవేరేవరకు కాలికి బట్ట కట్టకుండా. ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరగాలి ,పనులు చేయించాలి .అప్పుడే.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారు.ఇంకో.. 100 సార్లైనా సర్పంచిగా మీరే గెలుస్తారు.ప్రజలు గెలిపిస్తారనే చిన్న లాజిక్ను కూడా సర్పంచ, వార్డు మెంబర్లు మర్చిపోతున్నారు .ఇప్పటికైనా ..ఈ ప్రాంత నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి, పల్లె ప్రజల ప్రధాన సమస్యలు నెరవేర్చాలని ఇక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# 48 ఏళ్లుగా న్యాయం కోసం పోరాటం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పుట్ట రాజన్న వినతి**
**పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ కుటుంబానికి ఉద్యోగం భూమి నష్టపరిహారం కల్పించాలని విజ్ఞప్తి**

వాస్తవం : గోదావరిఖని

1978లో గోదావరిఖనిలో జరిగిన పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆయన తమ్ముడు పుట్ట రాజన్న మంగళవారం ఆర్ జీవన్ ఓసి ఫైవ్ కి వచ్చిన సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు నాలుగు దశాబ్దాలకు పైగా గడిచినా తమ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం గోదావరిఖనికి సమీపంలో ముస్యాల గ్రామానికి చెందిన పుట్ట నారాయణ సింగరేణి జీడీకే-6 ఇంక్లైన్ గనిలో కోల్ ఫిల్లర్గా పనిచేసేవారు. 1978 ఏప్రిల్ 5న విధులు ముగించుకుని గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని సింగరేణి సూపర్ బజార్ వద్దకు వెళ్లిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు వివరించారు.హైదరాబాద్లో జరిగిన రమీజాబీ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్లు ఆందోళనలు జరుగుతున్న క్రమంలో గోదావరిఖనిలో చోటుచేసుకున్న పోలీస్ కాల్పుల్లో తన అన్న ప్రాణాలు కోల్పోయారని తెలిపారు కుటుంబ పెద్ద మృతి చెందడంతో తమ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడిందని పేర్కొన్నారు.ఆనాటి ప్రభుత్వం తమ కుటుంబానికి నష్టపరిహారం సింగరేణిలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ 48 ఏళ్లు గడిచినా ఎలాంటి న్యాయం జరగలేదని రాజన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ఎంపీలు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు సింగరేణి అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.తమ కుటుంబంలోని ఒకరికి సింగరేణి లేదా ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి తగిన నష్టపరిహారం ఇతర ప్రభుత్వ సౌకర్యాలు అందించాలని కేంద్ర మంత్రిని కోరారు అలాగే ముస్యాల గ్రామంలోని కొత్తరోడ్ మూలమలుపు వద్ద ముస్యాల కమాన్ బోర్డు సమీపంలో అమరుడు పుట్ట నారాయణ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు దిమ్మెను నిర్మిస్తే కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో సింగరేణి అధికారులు కూల్చివేశారని..తిరిగి పునర్నిర్మాణం చేసేలా సింగరేణి ఆర్జీ-1 జనరల్ మేనేజర్కు ఆదేశాలు ఇవ్వాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ అంశానికి సంబంధించిన పలు ఆధారాలు,గతంలో ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రాల ప్రతులను కూడా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జతచేసినట్లు పుట్ట రాజన్న తెలిపారు.అదే ప్రాంతంలో ఇటీవల శ్రీ పద రావు విగ్రహాన్ని పెట్టారని ఆ ప్రాంతాన వేరే వారి విగ్రహం ఉండకూడదని కక్షతో దురుద్దేశంతో కూల్చివేశారని. గతంలో పోలీసులు సింగరేణి అధికారులు భయభ్రాంతులకు గురి చేశారని అది ఇప్పటికీ కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తపరిచారు తమ కుటుంబానికి వెంటనే న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.



# ధనార్జనే ధ్యేయం..చదువు మాత్రం శూన్యం

**విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**కృష్ణవేణి స్కూల్పై చర్యలు తీసుకోవాలి**
**అనర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులచే పూజించాలి**
**విద్యార్థుల జీవితాలతో చెలగాటం**
**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

వాస్తవం : గోదావరిఖని

ధనార్జనే ధ్యేయం.. చదువు మాత్రం శూన్యం... విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అనర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులచే విద్యను బోధించాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి స్కూల్ ముందు నిరసన చేపట్టి ఆయన మాట్లాడారు రంగు రంగుల కరపత్రాలతో , హంగు ఆర్భాటాలతో లేనివి ఉన్నట్టుగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అనర్హత (డిగ్రీ పాసైన) కలిగినటువంటి ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయాలన్నారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, కనీసం 40 మంది విద్యార్థులకు రెండు మూత్రశాలలు ఒక మరుగుదొడ్డిని కేటాయించాలని జీవోలు చెబుతున్నప్పటికీ విద్యార్థులకు సరిపడు మూత్రశాలలు మరుగుదొడ్లు లేవని ఆరోపించారు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని ఆయన అన్నారు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని విద్యా వ్యా పారం చేస్తున్నారే తప్ప, విద్యా ర్థులకు కనీస మౌలిక సదుపా యాలు ఉన్నాయా లేవా అని చూసుకోవాల్సిన పరిస్థితి ఆ పాఠశాలలో లేదని ఆయన అన్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన వారే విద్యా వ్యాపారం చేస్తూ విద్యార్థులకు ఏం సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాధికారులు కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యా ర్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్ర మాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మీప్రసన్న గొడిసెల ప్రణీత్ తడిగొప్పుల అనూప్ సాయి ఆరే జశ్వంత్ అభి చైత్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



వాస్తవం : వలిగొండ

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో సోమవారం అంగన్వాడీ కేంద్రాలలో, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ 1సంవత్సరం నుండి 19సంవత్సరాల వరకు గల పిల్లలు తప్పకుండా ఈ మాత్రలు వేసుకుని నట్టలు, నులిపురుగులను నివారించుకోవాలని తెలిపారు. అదేవిధంగా చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాల పైన ఎల్లప్పుడూ మూతలు ఉండేలా చూసుకోవాలని, తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, చేతి గోర్లు చిన్నవిగా ఉండేలా చూసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనితనర్సింగ్, సిహెచ్ఓ అశోక్, ఎమ్ ఎల్ హెచ్ పి సిజ్ను, ఏఎన్ఎం సాలమ్మ, ఉష, ఆశా వర్కర్లు సమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెలు పుట్టినరోజు సందర్భంగా గర్భిణీలకు చీరలు పంపిణీ



## మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య

వాస్తవం : మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెలు పుట్టినరోజు సందర్భంగా స్థానిక పి. హెచ్. సి లో గర్భిణీ స్త్రీలకు మోత్కూరు మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఉద్యమనాయకునిగా స్వరాష్ట్ర సాధన కోసం ఎంతో కొట్లాడారని వారి ఉద్యమ నాయకత్వాని గౌరవించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుంగతుర్తి ఎమ్మెల్యే గా అభ్యర్థి గా పోటీలో నిలిపితే 52వేల ఓట్ల మెజార్టీ తో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులు మందుల సామెలు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం. లక్ష్మీ నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్, పురుగుల నరసింహ యాదవ్, బద్దం నాగార్జున రెడ్డి పల్లపు సమ్మయ్య, అన్నెపు పద్మ,,మురళి తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110


# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## పెరిగిన ధరకు అనుగుణంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలి

## గుండు వెంకటనర్సు

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



వాస్తవం : మోత్కూర్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి, విద్యార్థులకు మీరుగైన భోజనం అందించేందుకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం పాలడుగు ప్రభుత్వ పాఠశాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ..పాఠశాలలో 62 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు గడచినప్పటికి, ఇప్పటి వరకు విద్యార్థులకు పూర్తి స్థాయిలో యూనిఫామ్ అందించలేదని తెలిపారు.ప్రస్తుతం 8 వ తరగతి వరకు ఉన్నప్పటికీ, నలుగురు ఉపాధ్యాయులు ఐదు గదులలో 8 తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన అల్పాహార పథకం కేవలం మాటలకే పరిమితమైందని, మధ్యాహ్న భోజనం పథకంలో పెరిగిన ధరకు అనుగుణంగా ఏజెన్సీలకు బిల్లులు పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేక పోతున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేసి, తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని కోరారు. విద్యార్థులకు యూనిఫాం వెంటనే అందించాలని, ప్రభుత్వం ప్రకటించిన అల్పాహారం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## టైలర్స్ కాలనీలో రూ.55 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



వాస్తవం : పటాన్ చెరు

అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, రక్షిత మంచినీటి సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అమీన్పూర్ డివిజన్‌లోని టైలర్స్ కాలనీలో జలమండలి ఆధ్వర్యంలో రూ. 55 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేయడానికి నూతన పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం టైలర్స్ కాలనీ ప్రజలు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రతి కాలనీని ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శివ, ఏఈ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, జగదీష్, గోపాల్, రాములు, చంద్రశేఖర్, రాజు, బాలరాజు, స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ గడువును మూడు నెలలు పొడిగించాలి

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్



వాస్తవం : వరంగల్ ప్రతినిధి

ప్రత్యేక ఓటర్ల సవరణ – ప్రక్రియ గడువును కనీసం మూడు నెలల పాటు పెంచాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మంగళవారం వరంగల్ శివనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 25 సంవత్సరాల తర్వాత ూ×= ప్రక్రియ జరుగుతోందని అన్నారు. అయితే ఈ ప్రక్రియపై సాధారణ ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఓటర్లకు సరైన అవగాహన కల్పించడంలో ఎన్నికల సంఘం అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బూత్ లెవెల్ అధికారులు – బిఎల్ఓ లు ఇళ్లకు పంపిణీ చేసిన ఫారాలలో కేవలం 15 శాతం వరకు మాత్రమే తిరిగి పూరించి సమర్పించారని తెలిపారు. ఇంత తక్కువ శాతంతో గడువు ముగిస్తే లక్షలాది మంది అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రక్రియ కోసం ఓటర్లు 2002 నాటి ఓటర్ లిస్ట్ వివరాలు లేదా శాశ్వత నివాస ధృవీకరణ పత్రాలు వంటి పాత రికార్డులను సమర్పించాల్సి వస్తోందని అన్నారు. రోజువారీ కూలీలు తక్కువ సమయంలో ఈ డాక్యుమెంట్లను సేకరించడం చాలా కష్టంగా మారిందని చెప్పారు. సర్వే కోసం బిఎల్ఓ లు ఇళ్లకు వెళ్లినప్పుడు చాలా ఇళ్లకు తాళాలు వేసి ఉండటం, ఉపాధి కోసం ప్రజలు వలస వెళ్లడం వల్ల చాలా మంది ఓటర్ల వివరాలు నమోదు కాలేదని అన్నారు. ఉదయాన్నే పనులకు వెళ్లే కార్మికులు, పారిశుధ్య కార్మికులు బిఎల్ఓలను కలవలేకపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే బిఎల్ఓ లకు కొత్త నిబంధనలు, ఫారాలు ఎలా పూరించాలనే దానిపై సరైన శిక్షణ లేకపోవడంతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని తెలిపారు. జూలై 24గా ఉన్న ప్రస్తుత గడువును కనీసం మరో 3 నెలల పాటు పొడిగించాలని కోరారు. అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి ఇచ్చిన ఓటు హక్కును దూరం చేయవద్దని, 'ఒక్కరికి ఒకే ఓటు' లక్ష్యం సక్రమంగా నెరవేరాలంటే అందరికీ సర్ అవకాశం కల్పించాలని అన్నారు.కాబట్టి ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే సర్ గడువును పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా నాయకులు సంగి ఎలేందర్, ఓర్సు రాజు, మహ్మద్ అక్బర్ పాషా, రాజేందర్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...ప్రతి కేసులో శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు,ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని,బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేసి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను వేగంగా ఛేదించి బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు.చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి,గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐస రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

## విద్యా రంగ సమస్యలపై నిరంతర పోరాటాలకు సహకరించండి

## జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి, జిల్లా కార్యదర్శి బంధు సుజాత



వాస్తవం : భూపాలపల్లి

ఈ నెల 26, 27 తేదీల్లో ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐస) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి, జిల్లా కార్యదర్శి బంధు సుజాత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా రంగ సమస్యలపై ఐస నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో ఐస కీలక పాత్ర పోషించిందన్నారు. రాష్ట్రంలో తమిళనాడు తరహా విద్యా విధానాన్ని అమలు చేయాలని కూడా ఉద్యమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్, సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు వారి జయంతులు, వర్ధంతులను నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై విద్యార్థి నాయకులకు అవగాహన పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథం, నైతిక విలువలు పెంచడం, భవిష్యత్తులో విద్యా రంగ సమస్యలపై సమర్థవంతంగా పోరాడే నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే ఈ రాజకీయ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేస్తూ, నిర్మాణాత్మక పోరాటాలకు సిద్ధం చేసే వేదికగా ఈ శిక్షణ తరగతులు నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి మిత్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ ఆర్థిక, నైతిక సహాయ సహకారాలను అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లవణ దీపక్,విఘ్నేష్,కార్తీక్, శ్రీశాంత్,రామ్ చరణ్, అశ్విత, వాత్సల్య తదితరులు పాల్గొన్నారు.

# అంకుషాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



వాస్తవం : కాటారం

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బయ్యారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎం. మౌనిక ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల నివారణ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూడడం, కూలర్లు, కొబ్బరి బొండాలు, పాత వస్తువుల్లో నిల్వ నీటిని తొలగించడం, దోమతెరలు వినియోగించడం, కిటికీలు, తలుపులకు జాలీలు ఏర్పాటు చేసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామంలో తప్పనిసరిగా డ్రైడే నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ సర్పంచ్ సోదారి కల్పన-దేవయ్య, వార్డు సభ్యులు, బయ్యారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ గీత, మహిళా హెల్త్ అసిస్టెంట్ సుజాత, సామాజిక ఆరోగ్య కార్యకర్త రాజు, ఆశా కార్యకర్త లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎం. రాజేందర్



వాస్తవం : భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వీబీగ్రామ్‌జీ కంప్యూటర్ ఆపరేటర్స్ & అకౌంట్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం. రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి. షఫీయొద్దీన్, అడ్వైజర్‌గా పి. నాగరాజు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ట్రెజరర్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఎం. రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంట్ అసిస్టెంట్ల సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర నాయకత్వంతో సమన్వయం చేసుకుని ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావించి, వారికి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించారు.

# నస్తూర్‌పల్లిలో బొగ్గు గని సర్వే చేపట్టాలి



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బీజేపీ వినతి

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి ప్రాంతంలో బొగ్గు నిల్వలపై శాస్త్రీయ సర్వే నిర్వహించి బొగ్గు గని ఏర్పాటు చర్యలు చేపట్టాలని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.సింగరేణి భరోసా యాత్రలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాటిచర్లకు వెళ్తున్న సందర్భంగా ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రంలో నస్తూర్‌పల్లి ప్రాంతంలో బొగ్గు నిల్వలపై శాస్త్రీయ సర్వే నిర్వహించాలని, ప్రతాపగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, కాళేశ్వరం--గుండెప్పాడు రహదారిని ఆరు లేన్ల జాతీయ రహదారిగా విస్తరించాలని, కాటారంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని పాగె రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి



సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్

వాస్తవం : మనోహరాబాద్

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని సిద్దిపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు.మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి గ్రామానికి చెందిన చింతల మల్లేష్ ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ తో కలిసి లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, నాయకులు కమ్మరి నరేంద్ర చారి,రాజు ముదిరాజ్,దశరథ,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురిపించాలని దేవతలకు జలాభిషేకాలు



వాస్తవం : చందుర్తి

వరుణ దేవుడు కనికరించి వర్షాలు కురిపించాలని రైతులు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో దేవతలకు మంగళవారం జలాభిషేకాలు నిర్వహించారు. రైతులు కప్పతల్లి ఆట లో జలాభిషేకం చేశారు.వానకాలం ప్రారంభమైన ఎల్‌నినో ప్రభావం, రుతుపవనాల మందగమనం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదని వర్షాలు సకాలంలో పడాలని, కరవు నివారణ జరగాలని దేవతలకు ప్రార్థించారు.గ్రామంలోని పోచమ్మ తల్లి, హనుమాన్ దేవాలయం, నల్ల పోచమ్మ,గంగమ్మ తల్లి, వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో నీటితో జలాభిషేకాలు నిర్వహించారు.

# సత్వరం ఎస్ఐఆర్ ఫారాలు అందజేయాలి



కౌన్సిలర్ రేఖప్రవీణ్

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ ప్రజలు వెంటనే ఎస్ఐ ఆర్ ఫారాలను బి ఎల్ ఓ లకు అందజేయాలని పదవ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ అన్నారు . ఆమె తన వార్డులో ఎస్ ఐ ఆర్ ఫారాలను ఇంటింటికి అందజేస్తూ ప్రజలతో పూరించారు. ఆమె సందర్భంగా మాట్లాడుతూ సమయం తక్కువ ఉన్నందున ప్రజలు ఫారాలను తొందరగా అప్లై చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్,చిట్యాల,మధు,రాజు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వాడు ప్రజలు పెద్దలుపాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీపీఈ కిట్ల పంపిణీ



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి ,కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో నమస్తే పథకం కింద చెత్త సేకరణ చేసే కార్మికులకు మంగళవారం ఆయుష్మాన్ భారత్ కార్డులు మరియు పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న నమస్తే ( నేషనల్ యాక్షన్ ఆఫ్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం ) పథకం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు మరియు వ్యర్థాల సేకరణ కార్మికుల ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనం మరియు వృత్తి పరమైన రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యం. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే ఆరోగ్య బీమా సేవలను పొందే అవకాశం కలుగుతుంది. అలాగే పంపిణీ చేసిన పీపీఈ కిట్లు వ్యర్థాల సేకరణ సమయంలో కార్మికులు తమ ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయి.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ మరియు పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ... పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో వ్యర్థాల సేకరణ కార్మికుల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. వారి ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం మున్సిపాలిటీ బాధ్యతగా కొనసాగుతుందని తెలిపారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు మరియు వ్యర్థాల సేకరణ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్స్ బూరుగు లత,పిల్లి తిరుపతి, పూదరి వరప్రసాద్ , కేశవేని రమేష్ ,బొల్లి శ్రీనివాస్ , గాదెపాక రవీందర్, వాల సుప్రజ ,స్వరూప , కోఆప్షన్ సభ్యులు హసన్ ,సరోజన , మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, డిబీఆర్ఓ సిబ్బంది రాజు,జవాన్ ప్రభాకర్, శ్రీకాంత్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థికి భాష సులభంగా అర్థం కావాలి

నిత్య జీవితంలో ఆ పదాలు వినియోగించేలా

సామర్థ్యాలు మెరుగు పడాలి

పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : సిరిసిల్ల

తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో సిరిసిల్లలో కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారంఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ప్రతి సారి బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల స్థానంలో కూర్చుని పాఠాలు వినడం, వారి అనుభవాలను, శిక్షణ ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అలాగే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... .ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యాధార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్ఎంలు వినియోగించి.. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విద్యుత్ స్తంభాలు వేసి లూప్ వైర్లు సరి చేయండి



వాస్తవం : మద్దూరు

మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ శనిగరం సత్యనారాయణ అధ్యక్షతన విద్యుత్ సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.విద్యుత్ శాఖ ఏఈ ఆదేశాల మేరకు గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వేలాడుతున్న లూజ్ వైర్లను సరిచేయాలని, అవసరమైన ప్రాంతాల్లో స్పేసర్లు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త పోల్స్ వేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లైన్ ఇన్‌స్పెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. భాస్కర్, కారోబార్ నర్సయ్య, హెల్పర్ శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి బిసిటిఎ జ్ఞాపిక



వాస్తవం : సిరిసిల్ల

నూతనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ మొండయ్య ని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపితూ జ్ఞాపిక, డైరీ ని అందజేశారు. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల. లక్ష్మణ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా పదవీ విరమణకు ఒక సంవత్సరంలోపు ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు నుండి మినహాయింపు ఇవ్వాలని, 2025 లో పదోన్నతులు కల్పించి న ప్పటికి ప్రాథమిక పాఠశాలల్లోనే సర్దుబాటు చేశారు. వారి ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో వారి స్థానంలో నియమించినప్పటికీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రాథమిక పాఠశాల లో మాత్రమే పని చేస్తున్నారు. కాబట్టి దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించనట్టుగా ఉంది. కాబట్టి వెంటనే వారిని ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ స్థానంలో నియమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని విడుదల చేసి ఉన్నత పాఠశాలలో పారి స్థానంలో నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ




వాస్తవం : సిరిసిల్ల

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా సిరిసిల్లలోని పాత బస్టాండ్ లో గల ఆర్యవైశ్య భవనంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గరుపెల్లి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశమై కార్యాచరణ రూపొందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారి జాబితా తయారు చేసి ఇవ్వాలని నిర్ణయించారు. 13 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తున్నారు. ఉద్యమకారులు చాలామంది మరణించిన వారు కొందరు వయోభారంతో పడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కేశవరావు చొరవ చూపడం హర్షిస్తున్నామని, ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే ఉద్యమకారులను గుర్తించి ఇళ్ల స్థలాలు భూమి, పెన్షన్లు, ఉచిత వైద్యం, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు, పిల్లలకు ఉచిత విద్య అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామి కల్పించాలి. బస్ పాసులు ఇవ్వాలి. బ్యాంకులో వారి కుటుంబాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఇవన్నీ అమలు చేయాలని కమిటీ ద్వారా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల కో- కన్వీనర్ బియ్యంకార్ శ్రీనివాస్, కుసుమ విష్ణు, మాజీ కౌన్సిలర్ రాగుల జగన్, మునిసిపల్ మాజీ చైర్పర్సన్ ఆడపు రవీందర్, కుసుమ గణేష్, మడికొండ శ్రీనివాస్, వేముల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేశంలో హోండా షోరూంను ప్రారంభించిన ఎంపీ మల్లు రవి



వాస్తవం : పటాన్ చెరు

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో హోండా షోరూంను ప్రారంభించిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ లో హోండా షోరూంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో వ్యాపారాలకు అనుకూలమైన పట్టణము గనుక ఇక్కడ ప్రజలు మోటార్ సైకిల్ లను చాలా వరకు ఉపయోగిస్తున్నారు, గనుక హోండా షోరూం ను ఇంద్రేశంలో ప్రారంభించడం జరిగింది. ఈ హోండా షోరూం లో వెహికల్ సర్వీసింగ్ తో పాటు కొత్త బైకులు, స్కూటీలు కూడా అందుబాటులో ఉంటాయి. వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరలు హోండా షోరూంలో ఉన్నాయి, ప్రతి ఒకరు తప్పకుండా సందర్శించి వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, అంతిరెడ్డి, రమేష్ హోండా షోరూం ప్రొప్రైటర్, నరేష్ మాజీ వార్డు మెంబర్ బండి పురుషోత్తం, పింటు, తదితరులు పాల్గొన్నారు.

# ఎ.జీ.కాలనీ డివిజన్‌లో సర్ కార్యక్రమంలో పాల్గొన్న మాగంటి సునీత గోపీనాథ్



వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని నూతనంగా ఏర్పడినటు వంటి ఏజీ కాలనీ డివిజన్ లో, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హరిందర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సర్ (ఎస్ఐ ఆర్ )పై ఇంటింటి అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ . ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తూ ఓటర్ ప్రక్షాళన కార్యక్రమం( ఎస్ ఐ ఆర్) జరుగుతున్న తీరుపట్ల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బి ఎల్ ఓ లతో సమావేశమై ఈ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. . ప్రతి ఒక్కరిని కలిసి దరఖాస్తు ఫారం నింపాలని ప్రజలకు వివరించారు. నింపిన దరఖాస్తు ఫారాన్ని బి ఎల్ ఓ లకు బి ఎల్ ఓ ల సమక్షంలో అందజేయాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సమద్, జాకీర్, ఓమార్, హఫీజ్, హర్షిత్ కౌర్, ఖలీమ్, సల్మాన్, కల్పన, అంబటి రామకృష్ణ, అజయ్ చౌదరి, నర్సింగ్ దాస్,నీలం సంతోష్,నవీన్ పటేల్,సత్య శ్రీనివాస యాదవ్, నాగరాజు, వేణుగోపాల్, శ్రావణ్,శంకర్, రవి కళ్యాణ్,చంద్రశేఖర్,హర్షద్,అమీర్ ఖాన్,అంజయ్య,అర్షద్ ఖాన్,పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై నిర్లక్ష్యం వద్దు : మహాదేవుని శ్రీనివాస్




వాస్తవం : మద్దూరు

ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ,సర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని, అవసరమైన పత్రాలు సమర్పించి తమ ఓటు నమోదును నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో పాల్గొనకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉంది, ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతి బూత్ లెవల్ ఏజెంట్, గ్రామ శాఖ అధ్యక్షుడు, సర్పంచ్, కాంగ్రెస్ కార్యకర్త తమ పరిధిలోని ప్రతి అర్హులైన ఓటరికి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించి,ఎవరి ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, క్రియాశీలక కార్యకర్తలు మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ అండతో కుమ్మరి కుంటలో మట్టి తవ్వకాలు

## చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



వాస్తవం : హుస్నాబాద్

రాజకీయ అండతో హుస్నాబాద్ పట్టణ శివారు మహమ్మదాపూర్ రోడ్డులో ఉన్న కుమ్మరి కుంటలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ కె. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 81లో ఉన్న కుమ్మరి కుంట విస్తీర్ణం 1 ఎకరం 12 గుంటలు ఉండగా ఇందులో కొంతభాగం ఆక్రమణలకు గురైనట్లు కనిపిస్తోందన్నారు. సంబంధిత అధికారులు కుంటకు హద్దులు నిర్ణయించి, ఆక్రమణకు గురైన భూమిని గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలోని కుంటలకు కూడా సరిహద్దులు నిర్ణయించి ఆక్రమణల నుండి కాపాడాలని కోరారు. అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని, అక్రమంగా తరలిస్తున్న ఇసుకను స్వాధీనం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రాజకీయ అండతో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలను జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కూతాటి భాస్కర్, గుగులోతు తిరుపతి నాయక్, జేరిపోతుల రమేష్, కొనేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం



# తోర్నాల ప్రభుత్వ భూమి రక్షణలో అధికారుల నిర్లక్ష్యం

## విచారణకు గ్రామస్తుల డిమాండ్



వాస్తవం : మద్దూరు

దూల్మిట్ట మండల పరిధిలోని తోర్నాల గ్రామంలోని సర్వే నంబర్లు 200, 201లలో గల సుమారు 25 ఎకరాల 15 గుంటల ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు గత పదేళ్లుగా పోరాడుతున్నారు. ఈ భూమి పరిరక్షణ కోసం గ్రామ ప్రజలు మండల తాసిల్దార్, హుస్నాబాద్ ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు.అయితే, అధికారుల తీరుపై గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హుస్నాబాద్ డీఐ బాలయ్య, ఏడీ సుదర్శన్ గ్రామానికి వచ్చి సర్వే చేపట్టినప్పటికీ, సమస్య ఉన్న 200, 201 నంబర్లలో కాకుండా, వాటి చుట్టుపక్కల ఉన్న 188, 189, 198, 30, 197, 199 నంబర్లలో సర్వే నిర్వహించి వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, అసలైన భూమిని విస్మరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు

# ధర్మపురి క్రీడాకారుడు ఎంపిక



వాస్తవం : ధర్మపురి

రెండు నెలల క్రితం రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కాటేదాన్ స్పోర్ట్స్ కంప్లెక్స్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామానికి చెందిన,మామిడిపెల్లి గణేష్ అండర్ 19 సీనియర్ 51 కేజీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి గోల్డ్ మేడల్ సాధించాడు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు అహ్మదాబాద్,గుజరాత్ రాష్ట్రంలో వీర్ సావర్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు.దీంతో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు క్రీడాకారుడు గణేష్‌ను అభినందించారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

# వర్షపు నీటిని ఒడిసి పట్టి

## భూగర్భ జలాలు పెంపొందించాలి
## భూగర్భ జలాల పరిరక్షణకు విద్యార్థులే దూతలు
## మున్సిపల్ గోల్కొండ నర్సయ్య




వాస్తవం : మోత్కూర్

మున్సిపల్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో క్యాచ్ ది రైన్ నినాదంతో ఇంకుడు గుంతల (సోక్ పిట్) ఆవశ్యకత, భూగర్భ జలాల సంరక్షణ, నీటి పునర్వినియోగం అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ గోల్కొండ. నర్సయ్య మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించవచ్చని తెలిపారు. నీటి వృథాను నివారించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని, అలాగే ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని వాటిని సంరక్షించాలని, తమ కుటుంబ సభ్యులను కూడా ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు , కుర్మిల్ల రాములు, మున్సిపల్ ఇంచార్జి మేనేజర్ షాబాజ్ , పట్టణ ప్రణాళిక అధికారి వెంకటేష్ , శ్రవణ్, నిఖిల్, కిరణ్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం సమాజానికి నష్టం

## డీఈఓ వెంకటేశ్వర్లు



వాస్తవం : రాజేంద్రనగర్

ఒక డాక్టర్ నిర్లక్ష్యంతో రోగికి ఇంజనీర్ నిర్లక్ష్యంతో కట్టడానికి మాత్రమే నష్టం వాటిల్లుతుందని కానీ ఉపాధ్యాయుల విధి నిర్వహణలో నిర్లక్ష్యం సమాజానికి బావి తరానికి నష్టం కలిగిస్తుందని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ డిఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన ఎంఈఓ శంకర్ రాథోడ్ తో కలిసి రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ... విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ఉపాధ్యాయులకు ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణా తరగతులలో తెలుసుకున్న నైపుణ్యాలను, విషయాలను విద్యార్థులకు చేరవేయాలన్నారు. శిక్షణా శిబిరంలో నిపుణుల ద్వారా లభించే మెలకువలతో గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్వయంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం



వాస్తవం : హుస్నాబాద్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలల బంద్ విజయవంతమైందని ఏబీవీపీ విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. కాగా స్థానిక ప్రభుత్వ జూనియర్, మోడల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతులను బహిష్కరించి బంద్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్ మెంట్ , స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయని కారణంగా రూ.11,000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కారణంగా ప్రతి ఏటా రెండు లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని దీంతో ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు, గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందని అన్నారు. ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్కరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు , విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ . జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ చరణ్. నగరఉపాధ్యక్షులు సంతోష్. అంజి. నగర సంయుక్త కార్యదర్శి రంజిత్. మహిళా కన్వీనర్ శిరీష మహిళా కో కన్వీనర్ అశ్విని మిషన్ సాహసి కో కన్వీనర్ ప్రసన్న . శరత్. కుమార్ .శ్రావణ్. రామ్ చరణ్ .పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సామేలు పుట్టినరోజు వేడుకలు

వాస్తవం : అడ్డగూడూరు

ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టిన రోజు వేడుకలను అడ్డగూడూరు మండలం కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే సామేలు భారీ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు ఎమ్మెల్యే సామేలును గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు యువకులు రక్తదానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ....ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజజతలు తెలిపారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, తుంగతుర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్



నూనె ముంతల విమల, డైరెక్టర్లు విద్యాసాగర్, సోమన్న నాయకులు జోజి, ఇటికాల చిరంజీవి, పాశం సత్య నారాయణ, బాలెంల సైదులు, రవీందర్ రావు,పూజారి నర్సయ్య, సర్పంచులు సోమనారాయణ రాచకొండ రమేష్, శ్రీకాంత్, అంబేద్కర్, లింగస్వామి, ఉప సర్పంచ్ లు కంబాల వీరయ్య, కత్తుల నరేష్, లింగమల్లు, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీడబ్ల్యూసీ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన



వాస్తవం : సిరిసిల్ల

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద జిల్లా ఇందిరా మహిళా శక్తి భవనం సమీపంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సీడబ్ల్యూసీ ఆర్ఎం విష్ణువర్ధన్, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఎన్ని ఎకరాల స్థలం అందుబాటులో ఉందో ఆరా తీశారు. ఎన్ని ఎకరాల్లో ఎన్ని టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, సీడబ్ల్యూసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**ఈ నెల 20న క్యూర్ పరిధిలో**
**ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్లకు శ్రీకారం**
**దశలవారీగా లక్ష ఇండ్ల నిర్మాణం**
**పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి**
**వెయ్యి ఇండ్ల వరకు నిర్మాణం**
**గ్రామీణ ప్రాంతాల్లో మొదలైన**
**ఇందిరమ్మ ఇళ్ల విప్లవం**
**ఇప్పుడు పట్టణ పేదల జీవితాల్లోకి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

వాస్తవం : హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలోని పేదల సొంతింటి స్వప్నాన్ని నిజం చేసేందుకు మరో చారిత్రాత్మక అడుగు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో దశల వారీగా లక్ష ఎల్.ఐ.జి. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయం క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్లపై హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేదీన క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల పథకానికి శ్రీకా రం చుడుతున్నామని ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్చార్జి మంత్రులు పొన్నం ప్రభా కర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి పథకానికి సంబంధిం చిన విదివిధానాలను, దరఖాస్తుల ఆహ్వానం, అర్హత లు, టెండర్ల ప్రక్రియ, అమలు విధానం తదితర పూర్తి మార్గదర్శకాలను ప్రకటిస్తామని వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలి దశలో పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గానికి కనీసం 500 చొప్పున ఆయా స్థానిక పరిస్థితులనుబట్టి అవసరమైన చోట వెయ్యి వరకు నిర్మిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఎలాంటి ముందుచూపు లేకుండా హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడంవల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆందోళనతో చాలామంది అక్కడ



నివసించలేకపోయారని అన్నారు.తమ ప్రభుత్వం మాత్రం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే, వారి ఉపాధి, పిల్లల విద్య, వైద్య సౌకర్యాలు, రవాణా వంటి అంశాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అత్యంత ముఖ్యమైన ప్రాంతాలలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తున్నామని, ఆ స్థలములో వారికి వాటా ఇస్తూ యాజమాన్య హక్కు కల్పిస్తూ వారి కుటుంబాలకు శాశ్వత ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామన్నారు.క్యూర్ పరిధిలో హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, ఈ స్థలాలను ఇప్పటికే హౌసింగ్ విభాగం పొజిషన్ లోకి తీసుకుందని, ఎక్కడ ఎన్ని ఇండ్లు, ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఒక్కో ప్లాట్ విస్తీర్ణం, బిల్డింగ్ డిజైన్ లను సీఎంతో చర్చించి రెండు, మూడు రోజులలో తుది రూపును ఇస్తామని వెల్లడించారు.

# బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**తోకల శ్రీనివాసరెడ్డి**



వాస్తవం : రాజేంద్రనగర్

బస్తీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైప్లైన్ల సమస్యల తోపాటు పలు అంశాలపై కాలనీ వాసులతో ఆయన చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రావుల భాస్కర్, యాదగిరి, జయరాం, దీపక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించండి

**ఫ్యూచర్ సిటీకి**
**అనుమతులు మంజూరు చేయండి**
**రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ**
**రహదారి నిర్మించాలి**
**జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్**
**గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

వాస్తవం : ఢిల్లీ/హైదరాబాద్

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో సీఎం మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుతుందని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు.మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ



రహదారికి అనుమతులు మంజూరు చేయాలని,ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు.సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.




